## జ్యోతి-భాగ్యలక్ష్మి లాటరీ కథ - పోటీలలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# ముల్లు తురిమిన మొగ్గ

వా సు.



ఆమె నోట్లోంచి అగ్నిపర్వతాలు తుంప
ర్లుగా దొర్లుతున్నాయి

సముద్రంలోంచి రేగిన బడబాగ్ని
తో అవి హో రా హో రీ పోటాడ

తు ్ళయి

కొం డల్ని కర్పూరంగా చేసి ప్రకృతి
నీరాజనాలిస్తోంది

త్యాగరాజస్వామి, శ్యామ శా స్త్రి
ముత్తుస్వామి దీక్షితార్ల త్రిమూర్తుల్లా
ఆమె పెదవిమీద కూర్చుని అపూర్వ
గీతాలకి తాళం వేస్తున్నారు

ఫెళ్ళున ఎగిరొచ్చి న ఉప్పెనని ఆమె
 టుకు న ంగేరిం ఆ మిం డంలో

ఒక బిందువు పెదవి అంచున ముత్యంలా వేల్లాడుతోంది-అందులో క్షేత్రయ్య!

ఆమె పలువరసగా అన్నమాచార్యాది వాగ్గేయకారులందరూ ధవళ కాంతితో మెరిసిపోతున్నారు....

వెన్నెల తుఫాను!....

సుడిగాలికెగిరే చిత్తుకాగితాల్లా నక్షత్రాలు పిచ్చిగా తిరుగుతున్నాయి. ఆ వెన్నెల తుఫానులో మంటలు....వెన్నెల ఎర్రగా మారింది. ఆ ఎరుపు ఆర్ద్ర నక్షత్రాన్ని సవాలు చేస్తున్నట్లుంది. ఆ మంట 'తాన్‌సేన్' దీపిక రాగం! ఆ అతి ఉష్ణతకి కొద్దిసేపట్లో చంద్రుడు నల్లబడతాడేమోనని అనుమానం!...మళ్ళీ ఆ ఎరుపు మంట క్రమంగా తగ్గుతుంది... అమృతాన్ని వర్షిస్తున్నారెవరో!....అవును అది తాన్‌సేన్ భార్య ఆలపిస్తున్న అమృతవర్షిణి రాగం!

మంచుకొండలు ఆమెనోట్లోకి పరుగు పరుగున వచ్చి కరిగిపోతున్నాయి.

ఆమె పలుకులు నడుస్తూంటే, కాళ్ళకి వీణతీగెలు అడ్డు తగిలి శ్రవణానందకరమైన ధ్వని ఝుమ్మని....

ఆమె నాలుక ఫిడేలు....పై పెదవి కమాను....

సంగీత వాయిద్యాలన్నీ ప్రతిబింబించే ఓ స్త్రీమూర్తి ప్రత్యక్షమైంది. ఉన్న రాగాలన్నీ, ఆమె కట్టుకున్న చీర పై బుటాల్లా ఇమిడి ఉన్నాయి. ప్రత్యక్షమైన ఆ మూర్తి ఈమె కంఠాన్ని తన చేతుల్లోకి తీసుకుని సుధాధారతో కడిగి మళ్ళీ యథాస్థానంలో ఉంచి అదృశ్యమైంది.

ఈమె చుట్టూ చూసింది-పశువులు,

> ## రచయిత పరిచయం
>
> పేరు : వా. సు. అసలు
>
> వాడపల్లి సుబ్రహ్మణ్యం
>
> అప్పుడప్పుడు కథ వ్రాయాలని కోరిక-ఎప్పుడేనా రాస్తే, ఎప్పుడో ఓ మాటు పత్రికలకి పంపితే, ఎప్పటికో ఓ కథ పడ్డం-అలా....
>
> కథంటే కథకాదు - ఆలోచనా శకలం అని నమ్ముతాను. సూడో ఇంటలెక్చువల్స్ అన్నా, చీప్ టేస్ట్ అన్నా పరమ అసహ్యం....

శిశువులు, పాములు తనకచ్చేరి ఆరంభం కోసం ఎదురు చూస్తున్నాయి ఆసక్తిగా.

ఈమె గొంతు సవరించుకుని పాడబోయింది....

ఆశ్చర్యం!

తన గొంతుని ఎవరో బలవంతంగా లాగేసుకుని ఆ స్వరార్ణవం తమ స్వార్జితమన్న అహంకారంతో ఆలాపన సాగిస్తున్నారు....

........

........తక్కున మేల్కొంది పాప. కిటికీగుండా చూసింది. ఎదురింటి అరుగుమీద జానకి-ఉదయరవిచంద్రిక రాగాన్ని ఆలపిస్తూ!

పాప కళ్ళు ఎర్రబడుతున్నాయి. రెప్ప వాల్చకుండా తదేకంగా ఎదురింటికేసి చూడసాగింది. ఆ అరుగుమీద కూర్చుని సాధన చేస్తున్న జానకి పాప కంటి పాపల్లో నిలిచిపోయింది

"సుబ్రహ్మణ్యేన రక్షితే హం
అష్టాదశలోచన ఖండేన.........అనే
పల్లవి నందుకుంది జానకి.
పాడుతున్నప్పుడు, తాళంలో జానకి

ఏకాగ్రత పాటమీద, పాప ఏకాగ్రత
జానకిమీద!
పాటలో పారవశ్యాన్ని జానకి,
హృదయంలో ఉద్వేగాన్ని పాప అనుభ

---


కార్టూన్ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన ఒకే అంశంపై వచ్చిన కార్టూన్లు : "నటుడే నాయకుడైతే".

## పరిచయం

1953 లో జన్మించి, కార్టూనిస్ట్ "శ్రీ కాటూరి" గారు గురువుగా, 1981 "ఆంధ్రజ్యోతి" వీక్లీ ఉగాది సంచికలో ప్రచురించిన కార్టూనుతో నా కార్టూన్ జీవితం ప్రారంభించబడింది. వివిధ పత్రికలలో ప్రచురింప బడుటయేకాక, విజయవాడ కార్టూనిస్టులు నిర్వహించిన తృతీయ కార్టూన్ల పోటీలో "ద్వితీయ" బహుమతి అందుకున్న నా పూర్తిపేరు "స్వర్ణ లక్ష్మీకాంత మోహన్." ప్రస్తుతం చీరాల "సుధా నర్సింగ్ హోమ్‌లో" మెడికల్ లాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాను. ఇప్పుడు మళ్ళీ "ద్వితీయ" బహుమతి నిచ్చి ప్రోత్సహిస్తున్న "జ్యోతి" సంపాదకవర్గానికి నా హృదయపూర్వక అభినందనములు.

— స్వర్ణ

[S. L. K. మోహన్




వేసే ప్రతిదెబ్బా పాప వెన్నుమీద కొరడాతో కొడుతున్నట్టు ఛళ్ళుమంటూంది.
ఇద్దరిలోను ఏకాగ్రత ఉంది-జానకి

విస్తున్నారు
పాప కళ్ళు ఎర్రబడ్డాయి.
జానకి నోట్లోంచి వచ్చే ప్రతిపదమూ


పాప కళ్ళల్లోంచి ఒకొక్క నీటిబొట్టుని రాల్చింది.

పాలరాతిమీద ప్రవహించే నీరుల సాగిపోతూంది జానకి పాట - మండు టెండలో ఇసుక తుఫాను కెదురీదు తున్నట్టుంది పాప హృదయం. జానకి పాట రమ్యమైన స్థాయిలో ఉంది-పాప ఉద్రేకం అతి తారాస్థాయిలో ఊగు తోంది.

తారాస్థాయి నుండి షడ్జమంలో కొచ్చి పాట ఆపింది జానకి....

ఫెడీమని పాపనెవరో కొట్టారు ఉలిక్కి పడి చూసింది పాప.

"ఏవే మూగి ముండా! నిలబడే నిద్ర పోతున్నావ్! పో! ఆ పెరట్లోకి పోయి అంట్లు తోము" అంటూ వీపున మరొ దేసింది తల్లి. సమాధానం చెప్ప (లేక) కుండా అమితంగా ఊగిపోతున్న




పాప చూపులు సరిగ్గా జానకి పెద వుల మీదనే ఉన్నాయి. బాగా ఎర్రబడ్డ ఆ కళ్ళల్లోంచి బొటబొటా రాలుతున్న కన్నీరు వెచ్చగా కాకుండా వేడిగా ఉంది

ఉల్లాసం-ఉద్రేకం.......

ఆనందం—అవమానం........

తన్మయం—తామసం........

మోదం—ఖేదం........


సాధన—అసూయ......

జానకి—పాప!

గుండెతో పెరట్లోకెళ్ళింది పాప.

"ఈ ఇంటికి పీకలా దాపురించావు కదు టే. చచ్చినా బావుండును" అంటూ సాధించ నారంభించింది తల్లి నవనీతం.

పాపకి పేరులేదు. నవనీతం, ఆమె భర్త ఇద్దరూ కూడా ఉద్యోగస్తులే. ఫాల్స్ ప్రిస్టేజికి నిర్వచనం ఎవరికైనా కావలసొస్తే వీళ్ళని చూపిస్తే చాలు. ఇద్దరికిద్దరూ సూడో ఇంటలెక్చ్యువల్స్! వాళ్ళుద్దేశంలో తమకెప్పుడూ జబ్బు





చేయకూడదు-చేసినా వాళ్ళ అస్వస్థత ఎవరికీ తెలికూడదు. వాళ్ళు చెట్టాపట్టా లేసుకుని బయటకెళ్తే, వాళ్ళతో బాటు ఎవరూ రాకూడదు-వచ్చినా- రోడ్డున వెళ్ళే వాళ్ళందరూ తమతో వచ్చే వారిని చూసి ముగ్ధులయేంత అందంగానో హుందాగానో ఉండాలి ఆ కంపేనియన్. అలా అందరూ వాళ్ళ పక్కనున్న (పిల్లి, మేక, కుక్క.....ఏదైనా సరే) పదార్థాన్ని చూసి మురిసిపోతూంటే, మేమే ఆ శాల్తీకి ఓనర్ల మంటూ కల్తీలేని డాంబికాన్ని ప్రదర్శించి అమితానందం చెందే స్వభావం వారిది.

వాళ్ళకి పెళ్ళయిన ఏడాది లోపునే పాప ఈ లోకానికి రవాణా అయింది. మరీ ఫేరెక్స్ బేబీ అంత అందంగానూ ఆరోగ్యంగానూ ఉండకపోయినా, పాప అందంగానే ఉండేది. పాప పుట్టడంతో వాళ్ళ ఆనందం చాలా రకాలుగా భంగ పడింది. నవనీతం ఆఫీసుకి సెలవ పెట్టాల్సొచ్చింది ఓ నాలుగునెలలపాటు. బిడ్డకి పాలివ్వడం మన నవనీతానికి నామోషి. ఆకలేసినప్పుడు పాప గోలపెట్టి ఏడ్చేది- విసుక్కుంటూ పాలు కలపటాని కుపక్రమించేది తల్లికినిద్రాభంగం కలిగినందుకు తండ్రి మూర్తి శివమెత్తినటు చిందులేసి ఆ పనికందును కొట్టినసందర్భాలుకూడా లేకపోలేదు. ఆ వీధి చివర వెలసిన 'శిశు మందిర్' వీళ్ళ కష్టాల్ని కొంతవరకూ తీర్చింది- నవనీతానికి మళ్ళీ ఆఫీసుకెళ్ళే అవకాశాన్ని కలిగించిందికూడాను .అలా పగలంతా ఆ శిశు మందిరంలోను, రాత్రంతా ఈ పశుమందిరంలోనూ పెరగ నారంభించిందిపాప. పాపకి అప్పుడప్పుడే మాటలొస్తున్న రోజులవి. ఆ వచ్చీరాని మాటలువినడానికి తీరిక, విని ఆనందించ డానికి తీయనిమనస్సు లేదా తలిదండ్రు లకి. మాట్లాడాలనిపించినప్పుడల్లా ఎవరు

కనిపిస్తే వారితో ముద్దుముద్దుగా మాట్లాడేసేదపాప నిర్మోహమాటంగా. అలాంటి రోజుల్లో ఒకనాటి రాత్రి మూర్తి చిత్తుగా తాగేసి ఇంటికొచ్చాడు. నవనీతం అతన్ని కసురుకోలేదు. "భోంచేస్తారా"అని అడిగింది తలుపేస్తూ.

"నా కాకలిగాలేదు" అన్నాడు మూర్తి బట్టలు మార్చుకుంటూ.

అతనికి మరో ఆకలి జాస్తిగావుంది.





అందుకనే నవనీతాన్ని ఎత్తుకుని మంచం దగ్గరకు వచ్చాడ. ఆ మంచంమీద పడుకున్న పాపని చూసి విసుక్కుని మరో గదిలోకి దారి తీసాడు. ఇవతలిగదిలో ఏదో శబ్దమయింది_దాన్ని వాళ్ళు అట్టే పట్టించుకోలేదు

నిద్దట్లో మంచంమీదనుంచి దొర్లి కింద పడింది పాప ఆ పడ్డంతో మెదమీద గట్టిగా దెబ్బతగిలింది. ఆ దెబ్బతో ఆ పాప మూగదైంది. ఆనాటినుంచి రోజు రోజుకీ బలహీనంగా మారసాగింది. 'ఈ మూగిముండ మా కూతురని నలుగురితోనూ ఎలా చెప్పుకోమూ?' అనే ఆలోచన వాళ్ళ మెదళ్ళని దొలిచెయ్యసాగింది 'ఈ అమ్మాయి కిక మాటరాదు' అన్న డాక్టరు తీర్పు విన్నాక. దానికి తోడు పాపకి నాలుగేళ్ళొచ్చేసరికి వాళ్ళకో అబ్బాయి పుట్టాడు. ఆ కుర్రాడు ఎర్రగా బుర్రగా పిళ్ళ్యాహాలకు తగ్గట్టుండడంలో పాప మరీ పనికిమాలిందైంది వాళ్ళ దృష్టిలో.

ఇప్పుడు పాపది పదకొండేళ్ళ వయసు. మూగది. అందులోనూ ఎప్పుడూ నలుగురిలోకీ రాలేదు. అందుకే అమాయకంగా (దాన్నే వాళ్ళు ఎడ్డి, మడ్డి....అంటూంటారు) ఉంటుంది. పాప ఆ ఇంట్లో పనిమనిషి కూడా కాదు. అంతకన్నా తక్కువే పాపా అని నోరారా పిలవడానికి వాళ్ళకి మనసు లేదు. అమ్మా అని అనడానికి పాపకి నోకలేదు.

పిళ్ళింటి ఎదురుగా ఉండే జానకి వాళ్ళిల్లు ఓ సంగీత నిలయం. ఆ ఇంట్లోని వారందరికీ సంగీతంలో ప్రవేశమో ప్రావీణ్యతో ఉంది. వాళ్లెప్పుడూ సంగీతం గురించి సంగీతకారుల గురించి మాట్లాడ తూంటారు-అది పాప కిటికీ దగ్గర నిలబడి కుతూహలంగా వింటూ ఉంటుంది. జానకి, పాప ఒకే ఈడువారపడంవల్లనేమో జానకి పాడుతుంటే




పాటలో తెలీని ఆవేశం పొంగొస్తూంటుంది.

రాత్రి పదయింది.

ఇంటి పనంతా ముగించి పడుకుందామని లోనికొస్తున్న పాప కాలు తమ్ముడి చేతికి తగిలింది. అంతే! వాడు కెవ్వున కేక పెట్టి ఏడ్చాడు. కాదు-అరిచాడు-లేవక అనుస్తున్నట్టు ఏడ్చాడు. నవనీతానికి ఒళ్ళంతా అంటుకున్నట్టయి కుర్రాడ్నూరుకోబెట్ట(లేక)దానిగ్గాను పాపని చావబాదింది. "దిక్కుమాలిన ముండ! ఫో అవతలకి. రారా బాబు మనం రేపు మ్యారేజికి వెళ్తాంగా. అందుకని నువ్వు బజ్జోరా-నా బంగారు కొండే" అంటూ బంతిలాంటి కుర్రాడ్ని బుజాన్వేసుకుని ముడ్డి తట్టి లేపుతూ "అలారం మూడింటికి పెట్టారా? మూడింటికి లేస్తేనే గాని ఐదింటికి పెళ్ళికెళ్ళలేం"

"పెట్టాలేవోయ్! పడుకో నిద్రొస్తూంది" అంటూ ముసుగు తన్నాడా పతిదేవుడు.

పాపకి నిద్రలేదు. దుఃఖం కడుపుని తరిగేస్తూంది. తన బాధ వినడానికి మనుషులు లేరు. చెప్పుకోడానికి నోరు లేదు. ఆవయసుకి ఆలోచించే అదృష్టము, అర్హత రెండూ లేవు చాలా రాత్రిళ్ళు ఈ రాత్రిలాగే గడిచాయి పాపకి. నిద్ర రాదు. కన్నీరు ఆగదు.

అలారం మ్రోగింది.


నవనీతం మంచంమీదనుంచే పాపని లేపి పన్లు పురమాయించనారంభించింది.

అనేక విధాలుగా హడావుడి, హైరానా పడి ఎలాగైతేనేం నాలుగున్నరకి మొగుడ్ని పిల్లాడ్ని వెంటబెట్టుకుని పెళ్ళికని బయలుదేరింది

వాళ్ళు వెళ్ళాక దీనంగా చాపమీద ఒరిగింది పాప.

నిద్ర రావడం లేదు-

తెలతెలవారుతూండగా చల్లటి గాలి పాప ముఖాన్ని వెక్కిరిస్తూ పోయింది.




దిగ్గునలేచి కూర్చుంది ఏదో అదృశ్య హస్తం తన కడుపులోని పేగుల్ని బలవంతంగా పెరికివేస్తున్నట్టనిపించింది కిటికీలోంచి బయటికి చూసింది—

అరుగుమీద జానకి! సంగీతసాధనకు ఉపక్రమించనున్నది.

గుమ్మంలో కూర్చున్న జానకి తల్లి కూతురుకేసి తృప్తిగాచూసి "మా బంగారు కొండే" అన్నట్టు తలపై మెటికలువిరిచి లోనికెళ్ళింది. "భీమూగిముండా" అంటూ తలపై మొట్టిన తన తల్లి గుర్తొచ్చింది పాపకి. ఎంత వద్దనుకున్నా తన తల్లి ఏవగింపు, జానకి తల్లి ఆప్యాయతలే ఒకటి తరువాతొకటి కనిపించసాగాయి పాపకి.

జానకి ఆలపన పాపఊహాలకి అడ్డు తగిలింది.

భైరవి రాగంలో త్యాగరాజ స్వామి కృతి అందుకుంది జానకి.

"ఉపచారము చేసే వారున్నారని మరువకురా.......

క్షణక్షణానికి పాపకళ్ళు ఎర్రబడుతున్నాయి. హృదయం పిచ్చిగా ఊగుతూంది, రక్తం కుతకుతా ఉడుకుతుంది.

".......... ....కృపకావలెనని"

నేని కీర్తిని పలుకుచుండగ.....

పాపలో ఒళ్ళుతెలియని ఆవేశం-

పాటలో అవధుల్లేని ఉద్వేగం-

హిస్టరికల్‌గా బయటికొచ్చింది పాప-

భైరవి రాగానికున్న సహజమైన ఊపుని ఒలకబోస్తోంది జానకి. పాప

రెండు కళ్ళూ ఉపటపమని నీటి ధారల్ని కురిపిస్తున్నాయి

"........వాకిటనే పడిలముగా

వాతాత్మజుడున్నాడని ...."

క్రోధంతో కళ్ళేకాక ముఖమూ ఎర్రబడింది పాపకి.

పాటలోని రమ్యతని, అనుభూతిని చవిచూస్తోంది జానకి.

ఓ అలను తరుముకొస్తున్న అలను తరుముకొస్తున్న మరో అల(ల)........ పరంపరలా, దుఃఖం, క్రోధం, అసూయ బాధ ఒకదాన్నొకటి తరుముకొస్తున్నాయి పాపలో.

నిప్పుల తుఫానులో నిలబడ్డట్టుంది.

పాప చూపుల ధాటి తట్టుకోలేకనేమో జానకి పెదవు లంత ఎర్రగా ఉన్నాయి!

జానకి పాటలోని పదధ్వని, పాప గుండె లోతుల్లోకి బలంగా ఈటెల్లా తాకుతున్నాయి.

............ఏకాంత మునకు

జానకి, ఏర్పడియే యున్నానని.."

క్షణక్షణానికి జానకి పాపల మధ్య దూరం దగ్గరవుతూంది.

విలపించే పెదవులు పలకరించేకన్నులు ఎదురైతే నదురుబెదురు చిరునామా గల్లంతేగా మరి!

లేనిమాటకున్న చూపుకీ, లేని చూపుకున్న మాటకీ మధ్యనున్న దూరం కొలుస్తానని క్షితిజరేఖ వస్తే అది నటనేనా?

"నా బంగారు కొండే" జానకి తల్లి

"ఛీ మూగిముండా" తన తల్లి......

వద్దనుకున్నా అదే మళ్ళీ .. మళ్ళీ అదే... మళ్ళీ మళ్ళీ అదే ...అదే అదే....మళ్ళీ మళ్ళీ.....

"...ఏకాంతమునను జానకి...."

చరిత్ర చరమగీతానికి పల్లవి రాయలేని అవతారమూర్తి అసాధ్య జననంలా నేలకొరిగింది అంతకుముందు వరకూ పాడుతున్న జానకి. ఉచ్చులా జానకి మెడచుట్టూ ఉన్న తన చేతుల్ని, ఇక ఇది పాడలేదన్న విశ్వాసం పూర్తిగా కలిగాక, ఇవతలికి లాగి యుగయుగాల బానిసత్వపు పంజరం ఊచల్ని కొరికి బయటికొచ్చి స్వేచ్ఛగా గగన గవాక్షాన్నధిగమిస్తున్న విహంగంలా, వెర్రిగా, తెల్లగా, ఏరులా, పిచ్చిగా, గట్టిగా.... నవ్వుకుంది పాప....తనలోనే. ★

### అంకితం

తీవిగా ఇన్నేళ్ళు నడిచి ఈమధ్యే నిద్రించిన సింహం – మా నాన్నగారికి

ప్రేమతో...

వా. సు.


## పాఠకులకో శుభవార్త!

**మీకోసం, మీ ఉత్తమాభిరుచికోసం...**

జీవిత రంగంలో అతి ముఖ్య విషయం మీరు మెచ్చేలా
జ్యోతి సీరియల్ రూపంలో వస్తోంది.
రచయితగా మంచి పేరు, స్థాయి సంపాదించిన రచయిత నూతన రచన
ఎక్స్‌ప్లోజివ్ సబ్జెక్ట్... ఎదురు చూడండి.